RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 106 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం,అక్టోబర్,15,2025 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 106 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday,October,15,2025 | PAGES : 8 RS : 4 /-




### సెకండ్ హ్యాండ్‌లో కూడా కారును కొనడానికి

## ఎవరూ లేరు

**- కేటీఆర్‌కు బండి సంజయ్ కుమార్ కౌంటర్**

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కౌంటర్ వేశారు. 'కారు' గుర్తు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) వాళ్ల పరిస్థితిని వాళ్లే చూసుకోవాలని విమర్శించారు. వాళ్ల కారు ఇప్పటికే రిపేర్ చేయడానికి కూడా పనికి రాకుండా షెడ్డులో పడిందని ఎద్దేవా చేశారు. కనీసం సెకండ్ హ్యాండ్‌లో కూడా కారును కొనడానికి ఎవరూ లేరని బండి విమర్శలు చేశారు. ఈ మేరకు బండి సంజయ్ తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు వైరల్ అయింది.



- బీసీ రిజర్వేషన్లపై అర్ధరాత్రి సుప్రీం కోర్టుకు రేవంత్ సర్కార్
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టు స్టే
- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 42 శాతం కోటాతోనే ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ పట్టుదల

### సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల పిటిషన్

## దాఖలు

**అర్ధరాత్రి సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ**

ఢిల్లీ,: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జారీ చేసిన జీవోపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్టేను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఈ అంశంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను నిలిపివేయాలని కోరుతూ సోమవారం అర్ధరాత్రి అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కృతనిశ్చయంతో ఉండటంతో ఈ వ్యవహారం ఢిల్లీకి చేరింది. గత కొన్ని రోజులుగా ఈ అంశంపై ప్రభుత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తదితరు లు.. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, రవి వర్మలతో జూమ్ ద్వారా సుదీర్ఘంగా చర్చలు జరిపారు. హైకోర్టు ఏ కారణాలతో స్టే విధించింది,




### మావోయిస్టు పార్టీకి గట్టి

## ఎదురుదెబ్బ

**అగ్రనేత వేణుగోపాల్ లొంగుబాటు**

- పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు
- ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు
- మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట హాజరు
- పార్టీ విధానాలతో విభేదాల వల్లే ఈ నిర్ణయమని సమాచారం
- దివంగత నేత కిషన్‌జీకి వేణుగోపాల్ స్వయానా సోదరుడు

ముంబై,అక్టోబర్14 : మావోయిస్టు పార్టీకి అత్యంత కీలకమైన కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్న అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన తన అనుచరులు 60 మందితో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమానికి ఊహించని షాక్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొంతకాలంగా పార్టీ అనుసరిస్తున్న విధానాలతో వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.



### జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్‌కు

## గుణపాఠం తప్పదు

**మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక**

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు.

మాగంటి సునీతతో కన్నీరు పెట్టి స్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు.



### పూరన్ ఆత్మహత్యపై

## సత్వర దర్యాప్తు

- ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు
- పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ

చండీఘడ్,అక్టోబర్14 : హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమై న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవా రం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరా లుగా వివక్ష కొనసాగిం చారని స్పష్టంగా తెలుస్తోందన్నా రు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధిం చినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు.






## తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు: సుప్రీం

న్యూఢిల్లీ,అక్టోబర్14 :తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్ష ణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలిచ్చింది.తప్పిపోయిన పిల్లల కేసులను పర్యవేక్షించ డానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.




### బై పోల్ వార్

## రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకం

**హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణ దిశ :** తెలంగాణలో జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక రాజకీయం వేడెక్కుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు జూబ్లీ హిల్స్ బై పోల్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ అయితే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయ్. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సిట్టింగ్ స్థానం కావడంతో బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకుంది. తమ సీటును తిరిగి గెలిచి తీరాలనే ప్లాన్‌తో గ్రౌండ్‌లోకి దిగింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డైరెక్షన్‌లో గెలుపే లక్ష్యంగా పనిచే స్తోంది గులాబీ దళం. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఇప్ప టికే జూబ్లీహిల్స్ పొలిటికల్ పిచ్‌లో హీట్‌ను క్రియేట్ చేసింది.రేవంత్ సర్కార్ పవర్‌లోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. ఈ 20 నెలల కాలంలో రేవంత్ ప్రభు త్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెప్పుకుంటూ వస్తోంది. అది నిజమని జూబ్లీహిల్స్ రిజల్ట్ ద్వారా ప్రూవ్ చేయాలనుకుంటోంది కారు పార్టీ. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపోటములు రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను తీవ్ర ప్రభావం చూపుతాయన్న అంచనాలున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారలో చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.

### క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి

## కృషి చేయాలి

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని,తెలంగాణ దిశ:** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళ వారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్, ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద శాతం ఆస్థి పన్ను వసూళ్ల లక్ష్యం చేరుకోవాలి

## - శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే






**శేరిలింగంపల్లి, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)**:బల్దియాలో తగు ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి జోన్‌లో ఆస్థి పన్ను వసూళ్లను అత్యంత పకడ్బందీగా వసూలు చేయాలని జోనల్ కమీషనర్ హేమంత్ భోర?డే పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో సాధారణ పురోగతి నమోదవుతున్నదని, వాటిల్లో సిబ్బంది మరింత కృషి చేయాలన్నా రు. జోన్ పరిధిలో ఆస్థిపన్ను వసూళ్ల పురోగతిపై డీసీలు, పన్ను విభాగం ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్స్ పెక్టర్లతో ఆయన మంగళవారం జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరువు, ఆర్సీపూర్ సర్కిళ్ల వారీగా ఇచ్చిన లక్ష్యంతో పాటు చేరుకున్న లక్ష్యాన్ని 34 డాకెట్ల వారీగా సమీక్షించారు. అనంతరం హేమంత్ బోరడే మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 557.25 కోట్ల లక్ష్యం నిర్ధారణ కాగా....ఇప్పటి వరకు రూ. 326.58 కోట్ల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నట్లు పేర్కొన్నారు. వేడుకలు, పలు ఎన్నికలు, పండుగల నేపథ్యంలో కొంత మేర పన్ను వసూళ్ల పురోగతి మందగించిందని అన్నారు. ఇక నుంచి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లు మరింత పురోగతిని చూపించాలని ఆదేశించారు. కొన్ని డాకెట్లలో పన్ను వసూళు ఆశాజనకంగా లేదని, సంబంధిత ఏఎంసీలు పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టి వేగవంతమయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో అయిదున్నర నెలలే ఉన్నందున ఆస్థి పన్ను వసూళ్ల వంద శాతం లక్ష్యాన్ని గడువులోగానే చేరుకోవాలని స్పష్టం చేసారు. ఇక నుంచి ఈ ప్రక్రియపై నిరంతరం సమీక్షలు చేపడతామని, అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకోబోమని పేర్కొన్నారు. ఆస్థిపన్ను వసూళ్లపై అభివృద్ధి పనులు ఆధారపడి ఉన్నందున సిబ్బంది మరింత మెరుగైన పనితీరును కనబరచాలన్నారు.

# దొంగే దొంగ దొంగ అన్నట్లు వ్యవహరిస్తున్న బిఆర్ఎస్

## - జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

## - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు



**హైదరాబాద్, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** :టిఆర్ఎస్ పరిస్థితి దొంగే.. దొంగ దొంగ అన్నట్లు ఉందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు అన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ తో ఎంఐఎం పోత్తు ఉన్నప్పుడు మాట్లాడని కేటీఆర్, మీ హయాంలో చేసిన ఓట్ చోరీ ప్రస్తుతం కనబడుతుందా అని ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ పది సంవత్సరాలు ఓటు చోరీతోనే గెలిచిందా అని ఆమె నిలదీశారు. అప్పుడు ఎలక్షన్ కమిషన్ నిద్రపోయిందా అని ప్రశ్నించారు. విమర్శలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం కాంగ్రెస్ తో ఎంఐఎం పొత్తు పెట్టుకుంటే కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దొంగ ఓట్లు లేవన్నట్లు ప్రవర్తిస్తున్నారని, అప్పటి డాటానే ఇప్పటికీ ఉందన్నారు. దొంగ ఓట్లను బిఆర్ఎస్ హయాంలోనే సృష్టించారని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ఎప్పుడు ఓటు చోరీకి పాల్పడదన్నారు. ఒకవేళ కాంగ్రెస్ ఓట్ చోరికి పాల్పడి ఉంటే పది సంవత్సరాలు మీరు అధికారంలోకి వచ్చేవారు కాదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి సోనియాగాంధీ తెలంగాణను ఇస్తే బిఆర్ఎస్ నేతలు దోచుకుతున్నారని ఆమె విరుచుకుపడ్డారు. ఇదంతా గమనించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. అయినప్పటికీ బిఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయం అన్నారు.

# స్థల వివాదం కోర్టులో ఉన్నా కబ్జాకు యత్నం...., రక్షణ కల్పించండి

## - ఆశా ఫోర్జింగ్ పరిశ్రమ యజమాని రవికుమార్




**కాప్రా, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్ 2 లో గల ఆశా ఫోర్జింగ్ పరిశ్రమకు చెందిన 60 గజాల భూమిని పక్కన ఉన్న ఖాళీ స్థలానికి సంబంధించిన యజమాని రాజశేఖర్ రెడ్డి ఆ 60 గజాల భూమి కూడా తనదేనంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆశా ఫోర్జింగ్ పరిశ్రమ యజమాని రవికుమార్ ఆరోపించారు. కాగా గత ఏడాదే ఈ విషయంపై పోలీసులకు పిర్యాదు చేయడంతో పోలీసులు ఇద్దరినీ పిలిచి, కోర్టులో తెలుసుకోవాలని సూచించారన్నారు. కోర్టుకు వెళితే ఇద్దరూ కోర్టు తీర్పు వచ్చే వరకు స్థలం వద్దకు వెళ్లవద్దని ఆదేశించింది. ఈ క్రమంలో ఈనెల 6న ఆశా ఫోర్జింగ్ పరిశ్రమ బయట ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను దొంగిలించి రాత్రి 12 గంటల సమయంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో పరిశ్రమపై దాడి చేశారని రవికుమార్ తెలిపారు. రాళ్ళదాడిలో కంపెనీ భవనం అద్దాలు, రెండు కార్ల అద్దాలు పగిలిపోయాయన్నారు. అదృష్ట వశాత్తూ అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది తృటిలో తప్పించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేసిన క్రమంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారన్నారు. అయినా సరే 11వ తేదీన 2 జేసీబీల సహాయంతో ఆశా ఫోర్జింగ్ పరిశ్రమకు చెందిన మిషనరీని రోడ్డుపై పడేశారని, దీనిపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆశా ఫోర్జింగ్ పరిశ్రమ యజమాని రవికుమార్ తెలిపారు. అంతే కాకుండా కొంతమంది వ్యక్తులు, కార్లు, బైకులపై తాము ఎక్కడికి వెళ్లినా వెంబడిస్తున్నారని అన్నారు. వారితో నాకు ప్రాణహాని ఉందని, వెంటనే పోలీసులు పట్టించుకుని వారిపై కఠిన చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని రవికుమార్ వేడుకున్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో లక్షకు పైగా సంతకాల సేకరణ

## - విజయవంతంగా "ఓటు చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్"

## - మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు





**హైదరాబాద్, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** :"ఓటు చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్" లో భాగంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా లక్షకు పైగా సంతకాలను సేకరిస్తామనిమహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కాలాంబ పిలుపు మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత రావు ఆదేశాల ప్రకారం గత వారం రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో "ఓటు చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్" విజయవంతంగా కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తొలి దశలో జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరేర్స్ సంతకాల పత్రాలను సమర్పించారు. ఇప్పటి వరకు మొత్తం 82,400 పైచిలుకు సంతకాలను సునీతరావుకు అందజేశారు. ఇప్పటి వరకు చేసిన సంతకాల సేకరణలో రంగారెడ్డి జిల్లా 19,869 సంతకాలు చేసి జిల్లా వారిగా టాప్ లో నిలిచారని ఆమె తెలిపారు. ఇంకా 13 జిల్లాల సంతకాల సేకరణ పత్రాలను బుధవారం సమర్పిస్తారని ఆమె తెలిపారు. దీంతో మొత్తం సంఖ్య ఒక లక్షకు పైగా చేరుకునే అవకాశం ఉందన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాత్రమే ఇంత భారీ ఎత్తున సంతకాల సేకరణ జరగడం పట్ సునీత రావు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు రక్షణ కోసం మహిళా కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ ఉద్యమం మహిళా శక్తి ఏకమై పని చేస్తే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలదని ఆమె స్పష్టం చేశారు.



# నిజాంపేట రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలి : బిజెపి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** :అస్తవ్యస్తమైన నిజాంపేట్ రోడ్లను తక్షణమే మరమ్మత్తులు చేయాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్ పరిపాలన కొనసాగుతున్నప్పటికీ ఇక్కడున్న అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రజా పాలన అటకెక్కిందని అన్నారు. నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ వద్ద నుండి కమాన్ వరకు రోడ్ల పైన గుంతలు పడి ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. ఈ విషయంలో రెండు నెలల క్రితం అంబేద్కర్ స్టాచ్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తే హుటాహుటిన రోడ్డుపైన కంకర చల్లి చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించారు. నిజాంపేటలోని వివిధ కాలనీలలో రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నిజాంపేట ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గుప్తా, సచిన్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ అధ్యక్షులు పద్మ ప్రసాద్, నిజాంపేట బీజేవైఎం అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 14** :ఏఎస్ రావునగర్ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారంసైనిక్ పురి లోని ఎమ్మెల్యే నివాసంలో బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు వివిఎస్‌ఎన్ సత్యనారాయణ (నాగు) ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి జి. రమేష్, ప్రధాన కార్యదర్శి జి. సద్గుణచారి, సంయుక్త కార్యదర్శిగా కె. చంద్రారెడ్డి, ఎన్. శశిధర్ రావు, బి. నరసింహారెడ్డి, కోశాధికారిగా సిహెచ్. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

## - ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి





**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 14** :కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం కుషాయిగూడలోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల ను ఆమె ఘనంగా సన్మానించారు. ఉప్పల ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు వివిఎస్‌ఎన్ సత్యనారాయణ (నాగు) ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి జి. రమేష్, ప్రధాన కార్యదర్శి జి. సద్గుణచారి, సంయుక్త కార్యదర్శిగా కె. చంద్రారెడ్డి, ఎన్. శశిధర్ రావు, బి. నరసింహారెడ్డి, కోశాధికారిగా సిహెచ్. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనక దుర్గా దేవి అమ్మవారి దేవస్థానం పాలక మండలి సభ్యుడు హరికృష్ణకు ఘనంగా సన్మానం



**కాప్రా, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ) :**
విజయవాడలోని శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ తెలుగు దేశం పార్టీ ఐటిడిపి మాజీ అధ్యక్షుడు తళికోట హరికృష్ణను వారి నివాసానికి వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, నాగారం మున్సిపల్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారం ఉమా శంకర్ గౌడ్, సీనియర్ నేతలు గోబేరు రమేష్, వెంకటేష్, నిమ్మల శ్రీనివాస్, బండారు శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్ గౌడ్, గోపాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## క్రికెట్ మైదానం నుంచి ఉగ్రవాద శిబిరాల వరకు

భారత్– పాకిస్తాన్.. రెండూ దాయాది దేశాలే.. ఒకే తాను ముక్కలే.. కానీ ఏడు దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య శత్రుత్వం కొనసాగుతోంది. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వైరం ఏటా పెరుగుతోంది. ఈ ఏడాది పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ వైరం మరింత పెరిగింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్.. భారత్ తలుచుకుంటే చరిత్ర పటంలో మిగలదు. కానీ, అక్కడి పాలకులు, ఉగ్రవాదులు పాకిస్తానీలకు అణువనువునా విద్వేషం పెంచి పోషిస్తున్నారు. భారత వ్యతిరేకులుగా మారుస్తున్నారు. ఇందుకు తాజా నిదర్శనం ఆసియా కప్ 2025 సూపర్ 4లలో భాగంగా సెప్టెంబర్ 21న జరిగిన భారత్?పాకిస్తాన్ మ్యాచ్ క్రికెట్ మ్యాచ్. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓపెనర్ సహీబ్‌జాదా ఫర్హాన్ తన 50 పరుగుల సందర్భంగా బ్యాట్‌ను తుపాకీలా పట్టుకుని కాల్చినట్లు అభినయించడం, హారిస్ రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించడం వంటి సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈ చర్యలు 'జెంటిల్‌మెన్స్ గేమ్' నుంచి యుద్ధ వాతావరణంగా మార్చాయి. మ్యాచ్ తర్వాత భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాకిస్తాన్ కెప్టెన్‌తో షేక్ హ్యాండ్‌లు చేయకపోవడం, సిరీస్ గెలిస్తే పాకిస్తాన్ వ్యక్తి చేత అవార్డు స్వీకరించకపోవాలని నిర్ణయం తీసుకోవడం ఈ విద్వేషాన్ని మరింత ఊపందుకునేలా చేసింది. పాకిస్తాన్ క్రికెటర్లు మ్యాచ్‌లో చూపిన అభినయాలు క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తూ, దేశంలోని ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఫర్హాన్ తన బ్యాట్‌ను ఏకే?47 తుపాకీలా పట్టుకుని భారత జట్టు దిగ్బంధనం వైపు 'కాల్చినట్లు' చేయడం, రౌఫ్ 'రాఫెల్' విమానం కూల్చినట్లు చేతులతో సూచించి '6?0' అని చూపించడం (ఆపరేషన్ సిందూర్‌లో పాక్ 6 భారత విమానాలను కిందపడేశామనే తప్పుడు ప్రచారానికి సూచన) వంటివి సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ చర్యలు పాకిస్తాన్ సమాజంలోని 'ముజాహిద్ మెంటాలిటీ'ని మైదానంలోకి తీసుకువచ్చినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇది క్రికెట్‌ను రాజకీయ ఆయుధంగా మార్చి, భారత్‌పై విద్వేషాన్ని ప్రదర్శించడానికి ఉదాహరణగా మారింది. ఫలితంగా, భారత జట్టు పాక్ ఆటగాళ్లతో దూరం పాటించడం మొదలుపెట్టింది, ఇది క్రీడా భావనలకు విరుద్ధమని అంతర్జాతీయ క్రికెట్ సంఘాలు చర్చిస్తున్నాయి. మే 7 భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మరియు పాకిస్తాన్‌లోని 9 ఉగ్రస్థావరాలపై దాడి చేసి, 100 మంది ఉగ్రవాదులను చంపింది. ఈ దాడుల్లో జైష్?ఏ?మహ్మద్ (జెఎమ్) ప్రధాన కార్యాలయం బహావల్‌పూర్‌లోని మర్కజ్ సుభానల్లా, లష్కర్?ఏ?తొయిబా (ఎల్ఎటి) మురీద్కేలోని మర్కజ్ తైబా వంటి కీలక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో జెఎమ్ ప్రధాని మసూద్ అజర్ కుటుంబ సభ్యులు 10 మంది మరణించారు, అతని సోదరుడు యూసుఫ్ అజర్ (1999 కాందహార్ విమాన హైజాక్ చేసినవాడు) సహా. మసూద్ అజర్ 1999లో భారత విమానాన్ని హైజాక్ చేసి విడుదలైన ముగ్గురు ఉగ్రవాదుల్లో ఒకడు, జెఎమ్‌ను స్థాపించి పార్లమెంట్, పుల్వామా దాడులకు కారణమయ్యాడు. ఈ దాడులు పాహల్గామ్ టెర్రర్ అటాక్ (ఏప్రిల్ 22, 2025లో 26 మంది మరణాలు)కు ప్రతీకారంగా జరిగాయి. ఈ సంఘటనలు పాక్ ఉగ్రవాద యంత్రాంగానికి తీవ్ర దెబ్బ తీసుకొచ్చాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్?ప్రాయోజిత ఉగ్రవాద సంస్థలు పీవోకే, పంజాబ్ నుంచి ఖైబర్ పఖ్తూంఖ్వా (కేపీకే)కు తమ స్థావరాలను తరలిస్తున్నాయి. జెఎమ్, ఎల్ఎటి, హిజ్బుల్ ముజాహిదీన్ (ఎచ్ఎమ్) వంటి సంస్థలు కేపీకేలోని మాన్సెహ్రా, గర్హీ హబీబుల్లా వంటి ప్రాంతాల్లో కొత్త శిబిరాలు నిర్మిస్తున్నాయి. ఈ తరలింపు భారత దాడుల నుంచి రక్షణ కోసం, అఫ్ఘనిస్తాన్ సరిహద్దు సమీపంలోని కఠిన భూభాగాన్ని ఉపయోగించడానికి జరుగుతోంది. సెప్టెంబర్ 14న మాన్సెహ్రాలో జెఎమ్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరగడం ఈ మార్పును స్పష్టం చేసింది. పాక్ ప్రభుత్వం ఈ చర్యలకు మద్దతు ఇస్తూ, ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశాలు అందిస్తోంది. ఇది భారత్‌పై తదుపరి దాడులకు తయారి చేస్తున్నట్లు తెలుస్తోంది. ధ్వంసమైన ఉగ్రస్థావరాల పునర్నిర్మాణంపై పాకిస్తాన్ ఉగ్రవాద యంత్రాంగం పట్టుదలను చూపిస్తోంది. బహావల్‌పూర్‌లోని సుభానల్లా కాంప్ కాంప్లెక్స్ (సరిహద్దు నుంచి 200 కి.మీ. దూరం), మురీద్కేలోని ఎల్ఎటి కేంద్ర కార్యాలయాలు పాక్ ప్రభుత్వ సహాయంతో పునర్నిర్మిస్తున్నాయి. మురీద్కేలో ఆగస్టు 18 నుంచి డిమాలిషన్ పూర్తి చేసి, సెప్టెంబర్ 7 నాటికి పునర్నిర్మాణం ప్రారంభమైంది, 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి స్థాయికి చేర్చాలని లక్ష్యం. పాక్ ప్రభుత్వం 4 కోట్లు మద్దతు ఇచ్చింది, 'ఫ్లడ్ రిలీఫ్' పేరిట డబ్బులు సేకరిస్తూ ఈ పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ చర్యలు ఉగ్రవాదాన్ని పునరుజ్జీవనం చేస్తూ, భారత్‌పై కొత్త ముప్పును సృష్టిస్తున్నాయి. ఆసియా కప్ మ్యాచ్‌లో పాక్ క్రికెటర్ల ప్రవర్తన, ఉగ్రస్థావరాల తరలింపు, పునర్నిర్మాణం భారత్?పాకిస్తాన్ మధ్య విద్వేషం ద్వంద్వాన్ని స్పష్టం చేస్తున్నాయి. క్రికెట్ మైదానంలో 'తుపాకీ, విమాన ధ్వంసం' అభినయాలు ఉగ్రవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంటే, ఆపరేషన్ సిందూర్ తర్వాత కేపీకేలో కొత్త శిబిరాలు భవిష్యత్ దాడులకు సిద్ధం కావడాన్ని సూచిస్తున్నాయి. భారత్ ఈ ముప్పును ఎదుర్కోవడానికి డిప్లొమసీ, సైనిక చర్యలు మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

# వాహనాలపై 'హ్యూమన్ రైట్స్ కమిషన్', 'అడ్వకేట్', 'ప్రెస్' స్టిక్కర్ల తప్పుడు వినియోగం

## - సుమోటోగా హ్యూమన్ రైట్స్ కమిషన్‌విచారణ










**హైదరాబాద్, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** : హైదరా బాద్‌లో కొందరు వ్యక్తులు తమ వాహనాలపై 'హ్యూమ న్ రైట్స్ కమిషన్', 'అడ్వకేట్', 'ప్రెస్' వంటి స్టిక్కర్లను తప్పుడుగా ఉపయోగిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సి) గుర్తించింది. ఈ అనధికారిక వినియో గాన్ని సుమోటోగా స్వీకరిం చి, ఇలాంటి స్టిక్కర్లు పెట్టడం నిబంధనలకు విరుద్ధమని హెచ్‌ఆర్‌ఎస్ చైర్మన్ డాక్టర్‌జస్టిస్ షేమిమ్ అకరేర్ ప్రక టించారు. ఈ చర్య చట్ట విరుద్ధమని, వాహనాలపై ఎలాంటి అర్హతలు లేకుండా ప్రభుత్వ చిహ్నాలు, మూడు సింహాల చిహ్నం, అడ్వకేట్, ప్రెస్ గుర్తులను వాడకూడదని హెచ్ ఆర్ సీ ఆదేశించింది. 'హ్యూమన్ రైట్స్ కమిషన్', 'అడ్వకేట్', 'ప్రెస్' వంటి పదాలున్న స్టిక్కర్లను అనధికారికంగా వాహనాలపై అంటించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి, ఈ చర్య చట్ట విరుద్ధమని ప్రకటించింది. ప్రభుత్వ చిహ్నాలతో పాటు, మూడు సింహాల చిహ్నాన్ని కూడా అనధికారికంగా ఉపయోగించడం చట్టవిరుద్ధమని హెచ్‌ఆర్ సీ స్పష్టం చేసింది. రోడ్లపై స్టిక్కర్లతో తిరుగుతున్న వాహనాల ఫోటోలను సైతం మీడియాకు విడుదల చేశారు. ఇది స్టేట్ ఎంబ్లమ్ ఆఫ్ ఇండియా (ప్రొ హిబిషన్ ఆఫ్ ఇంప్రాపర్ యూజ్) యాక్ట్ మోటారు వాహన చట్టం ప్రకా రం చట్ట విరుద్ధమని అభిప్రాయపడింది. ఇలాంటి వాహనాల విషయంలో తగిన చర్యలు తీసుకుని నవంబర్ 24వ తేదీ లోగా సమగ్ర విచారణ నివేదిక తమకు అందజేయాలని హెచ్‌ఆర్ సీ డీజీపీ, రవాణా కమిషనర్, బార్ కౌన్సిల్, సమాచార, ప్రజాసంబంధ శాఖ, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్‌లను ఆదేశించింది. అంతేకాకుండా నంబర్ ప్లేట్ల ఆధారంగా వాహన యజమానులకు నోటీసులు జారీ చేసి వారి వివరణ కోరింది.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఎన్‌ఎఫ్ బిఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** : జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్‌ఎఫ్ బిఎస్) కేంద్ర సహాయం ఎన్ఎస్ఎపిలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు, వారి కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు (మహిళ, పురుషుడు) మరణించిన సందర్భంలో కుటుంబ పోషణ నిమిత్తం బాధిత కుటుంబానికి ఒకేసారి రూ. 20 వేలు సహాయంగా అందించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుటుంబ ప్రధాన జీవనాధార దారుడి వయస్సు 18 సంవత్సరాలకు మించి 60 సంవత్సరాల లోపు ఉన్న వారు మరణించిన సందర్భంలో ఈ పథకం కుటుంబ ప్రధాన జీవనాధార దారుడు పై ఆధారపడి ఉన్న జీవిత భాగస్వామి మైనర్ పిల్లలు, పెళ్లికాని కుమార్తెలు, ఆధారపడిన తల్లిదండ్రులు, మైనర్ సోదరులు, సోదరీమణులు కుటుంబంగా పరిగణిస్తూ బాధిత కుటుంబానికి ఒకేసారి రూ. 20 వేల ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబం మాత్రమే ఎన్‌ఎఫ్ బిఎస్ కింద అర్హత కలిగి ఉండి వితంతువు, లేదా మైనర్ పిల్లలను ఎస్ సి, ఎస్ టిలకు చెందిన కుటుంబాలు, మైనర్ పిల్లలు అనాథలుగా ఉన్న కుటుంబాలకు, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు వైకల్యంతో ఉన్న కుటుంబాలకు, ఒకే ఒక్క బిడ్డ ఆడపిల్ల అయిన కుటుంబాలకు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు అందరూ బాలికలే ఉన్న కుటుంబాలకు, ఒకే బిడ్డ ఉన్న కుటుంబాలకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, మైనారిటీలు మరియు బిసి, ఓసి వర్గాలకు చెందిన కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అర్హులైన వారు పరిధిలోని మండల తహాసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ది పొందాలని ఆ ప్రకటనలో కలెక్టర్ సూచించారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** : తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ – 2047డాక్యుమెంటు ను రూపొందిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్‌ఆర్‌ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ –2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్–2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, **QR** కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను **http / /www.telangana.gov.in/telanganarising** అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియచేసారు.

# గ్రేట్ ప్లేస్ టు వర్క్ గుర్తింపు పొందిన

## - అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్







**జిన్నారం, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ)** : ఫార్మా దిగ్గజం అరబిందో ఫార్మా వంద శాతం సబ్సిడీ సంస్థ అపిటో రియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కు అరుదైన గుర్తింపు లభించింది. ప్రతిష్టాత్మక "గ్రేట్ ప్లేస్ టు వర్క్"గా గుర్తింపు పొందింది. ఈసందర్భంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డ పోతారం లోని ఆపిటోరియా ఫార్మా యూనిట్ 2 లో ఉద్యోగులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఉద్యోగుల సమిష్టి కృషికి నేడు గుర్తింపు లభించిందని ఆపిటోరియా యూనిట్ 2 ప్లాంట్ హెడ్ శ్రీధర్ సూరత్ అన్నారు. సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి సమిష్టి కృషివల్ల ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు మా సానుకూల, సమానత్వంతో కూడిన శక్తివంతమైన కార్య సంస్కృతిని పెంపొందించాలన్న అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. ఈ మైలురాయిని సాధించిన మా అద్భుతమైన బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలతో ఈ విజయాన్ని ఆనందంగా జరుపుకున్నామని ఆయన అన్నారు.


# బెంగళూరులో ఆపిల్ భారీ ప్రాజెక్ట్..!

బెంగళూరు: ఆపిల్, ప్రపంచంలోని అతిపెద్ద టెక్ దిగ్గజాల్లో ఒకటి, భారతదేశంలో ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. తాజాగా భారత మార్కెట్‌ను మరింత సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేసింది. భారీగా పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవు తోంది. బెంగళూరులో 2.7 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త కార్యాలయ స్థలాన్ని పదేళ్ల లీజు ఒప్పందంతో సొంతం చేసుకుం ది. ఈఒప్పందం విలువ విలేవే రూ. 1,000 కోట్లకు పైగా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యాలయం తొమ్మిది అంతస్తుల్లో విస్తరించి ఉండి, పార్కింగ్, ఇతర సౌకర్యాలను కలిగి ఉంది. నెలకు రూ. 6 కోట్ల రెంట్‌తో, ఇది భారతదేశంలో అతిపెద్ద కార్యాలయ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఈ లీజు ఒప్పందం ఆపిల్ భారత్‌పై దీర్ఘకాలిక నిబద్ధతను సూచిస్తుంది. 2.7 లక్షల చదరపు అడుగుల స్థలం కోసం రూ. 1,000 కోట్ల విలువైన పదేళ్ల ఒప్పందం అనేది ఒక సాధారణ రియల్ ఎస్టేట్ ఒప్పందం కాదు. నెలవారీ రూ. 6 కోట్ల రెంట్, సంవత్సరానికి నిర్దిష్ట శాతం పెరుగుదలతో, ఈ ఒప్పందం ఆర్థిక దృష్ట్యా భారీగా ఉందని చెప్పవచ్చు. ఈ కొత్త కార్యాలయం ఆపిల్ యొక్క ఇంజనీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్‌అండ్‌డీ), సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాలకు స్థలం కల్పిస్తుంది. బెంగళూరు, భారతదేశ టెక్ రాజధానిగా పిలవబడే నగరం, దాని నైపుణ్యం కలిగిన టెక్ ప్రొఫెషనల్స్, ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం వల్ల ఆపిల్ ఈ నగరాన్ని ఎంచుకుంది. ఈ కార్యాలయం ఆపిల్ ఉత్పత్తుల అభివృద్ధి, ముఖ్యంగా ఐఫోన్, ఇతర టెక్ సొల్యూషన్స్‌కు సంబంధించిన పరిశోధనలను మరింత వేగవంతం చేస్తుంది. ఇది స్థానిక ఉద్యోగులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, దీనివల్ల బెంగళూరు, భారతదేశంలోని టెక్ రంగం మరింత బలోపేతమవుతుంది. ఆపిల్ ఇప్పటికే భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతిలో అగ్రగామిగా ఉంది. ఈ కొత్త కార్యాలయం ద్వారా, ఆపిల్ తన ఉత్పాదన, ఎగుమతి సామర్థ్యాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని తయారీ కేంద్రాల నుంచి ఐఫోన్‌లను ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేయడం ద్వారా, ఆపిల్ భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తోంది. ఈ కార్యాలయం ద్వారా స్థానిక ఉత్పాదన, ఆవిష్కరణలు, ఎగుమతులు మరింత ఊపందుకుంటాయని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు.

# జమ్మిగడ్డ భూ కబ్జా దారులకు హైకోర్టులో చుక్కెదురు

## 12 గుంటల స్థలానికి ఫెన్సింగ్ వేసిన రెవిన్యూ అధికారులు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు




**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ):** ఏఎస్ రావునగర్ డివిజన్ జమ్మిగడ్డలోని 199/1, 376 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములలో భూ కబ్జాలకు పాల్పడిన భూ కబ్జా దారులకు మంగళవారం హైకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టులో డబ్ల్యూపి 31099/2025తో స్టే కోసం భూ కబ్జా దారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసలు అవీ ప్రభుత్వ భూములా..! కాదా అన్న విషయాన్ని తహసిల్దార్ లేదా కలెక్టర్ నిర్ణయించాలని కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంలో ఫిర్యాదు దారు, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డిని ప్రతి వాదిగా చేర్చకుండా నిజాలను దాచిపెట్టి కోర్టును సంప్రదించారు. విషయం తెలుసుకున్న ఫిర్యాదు దారు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చివరి నిమిషంలో తన న్యాయవాది ద్వారా వాస్తవాలను న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదుదారు శిరీష సోమశేఖర్ రెడ్డి వాదనతో ఏకీభవించిన కోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది. ఫిర్యాదుదారును ప్రతి వాదిగా చేర్చి వాస్తవాలను కోర్టు ముందు ఉంచాలని ఆదేశించింది. అదే విధంగా తహసిల్దార్ ఇచ్చిన నోటీసులపై వివరణ ఇవ్వకుండా కోర్టును సంప్రదించడమేమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. నోటీసులకు తహసిల్దార్ కు సమాధానం ఇవ్వాలని, సంతృప్తి చెందని పక్షంలో కలెక్టర్ ను సంప్రదించాలని న్యాయమూర్తి సూచించారు. ఇదిలా ఉండగా కబ్జాదారులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని సంప్రదించారు. ప్రభుత్వ భూముల్లో కబ్జాలను సహించేది లేదని విజయేందర్ రెడ్డి తేల్చి చెప్పారు. అంతే కాకుండా జమ్మిగడ్డలో కబ్జా చేయగా మిగిలిన దాదాపు 12 గుంటల స్థలాలకు కాప్రా తహసిల్దార్ సుచరిత ఆధ్వర్యంలో కడిలతో ఫెన్సింగ్ వేశారు. దీంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏఎస్ రావునగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ లు చేస్తున్న కృషిని పలువురు ప్రశంసించారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలాల్లో ప్రజా ఉపయోగకరమైన పనులకు ఉపయోగించాలని వారు సూచించారు. కబ్జా దారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ ఉన్నతాధికారులకు, కాప్రా మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు.



# తెరపైకి 50వేల కోట్ల విలువైన 923.14 ఎకరాల భూమి

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** హైదరాబాదులో ప్రభుత్వ చెరువులను, కుంటలను, నాలాలు పరిరక్షించేందుకు రేవంత్ ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. హైడ్రాను తీసుకొచ్చిన నాటి నుంచి హైదరాబాదులో అక్రమంగా నిర్మించిన కట్టడాలను.. చెరువులను, నాలా లను పరిరక్షిస్తోంది. ఇటీవల హైడ్రా కోసం ప్రభుత్వం ఏకంగా ఒక పోలీస్ స్టేషన్ కూడా నిర్మించింది. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించడానికి ఒక విభాగాన్ని కూడా ఏర్పాటు చేసింది. హైడ్రా ద్వారా చేపడుతున్న పనులను ఆ సంస్థ అధిపతి రంగనాథ్ ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ఈ విభాగాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇది ఆయన మానస పుత్రిక కాబట్టి దాని కార్యకలాపాలను.. సాధిస్తున్న ప్రగతిని ఆయన గమనిస్తున్నారు. వాస్తవానికి హైడ్రా ఏర్పాటును కాంగ్రెస్ నాయకులు స్వాగతిస్తుండగా.. గులాబీ పార్టీ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా చేసింది ఏమీ లేదని.. హైడ్రా వల్ల హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని ఆరోపిస్తోంది. గులాబీ పార్టీ ఆరోపణలు ఎలా ఉన్నప్పటికీ.. హైడ్రా పనితీరు మాత్రం మెజారిటీ ప్రజల అభిమానాన్ని పొందుతున్నది. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు, కబ్జాల తొలగింపు వంటి బహుళ విధానాలలో హైడ్రా పనిచేస్తోంది. హైడ్రా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 50 వేల కోట్ల విలువైన 923.14 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. చెరువులలో, కాలువలలో ఆక్రమణలు తొలగించింది. ప్రకృతిని పరిరక్షించింది. హైదరాబాద్ నగరానికి సరికొత్త భవిష్యత్తును అందించింది. ఇప్పుడు వస్తున్న ఆరోపణ సంగతి ఎలా ఉన్నా.. హైడ్రా చేసిన పనులు భవిష్యత్తులో హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో ఉపయోగాన్ని ఇస్తాయని హైడ్రా అధిపతి రంగనాథ్ చెబుతున్నారు. హైడ్రా చర్యలు కాస్త కఠినంగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తు కాలంలో అవి ఎంతో గొప్ప ఫలితాలను ఇస్తాయని రంగనాథ్ దీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు హైడ్రా 581 ఆక్రమణలు తొలగించింది. ఇందులో బడా బాబులవే ఎక్కువగా ఉన్నాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే 275 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకుని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. భూ మాఫియాపై ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కఠిన చర్యలకు ఇది నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమిని తిరిగి ప్రజల అవసరాల కోసం వినియోగిస్తారని తెలియజేశారు. గతంలో శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మాణంలో ఉన్న భారీ అపార్ట్‌మెంట్‌ను కూల్చివేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సికింద్రాబాద్‌లల్లో ఆక్రమణకు గురైన చెరువులను పరిరక్షించడం, వాటిల్లో వెలిసిన అక్రమ కట్టడాలను కూల్చివేయడానికి ప్రత్యేకంగా హైడ్రా వ్యవస్థను తెరమీదికి తీసుకొచ్చింది తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఇప్పటివరకు ఆక్రమణలకు గురైన మీరాలం, బమ్ రుక్ ఉద్ దౌలా, మాదాపూర్ తమ్మిడికుంట వంటి ఎనిమిది చెరువులు, 12 పార్కుల భూములను కాపాడింది. ఆయా చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్‌లల్లో నిర్మితమైన కట్టడాలను కూల్చివేసింది. ఆ స్థలాలకు విముక్తి కల్పించింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాలనీలు, బస్తీలలో పర్యటన







**దమ్మాయిగూడ, అక్టోబర్ 14, (తెలంగాణ దిశ):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాలనీలు, బస్తీలలో పర్యటిస్తున్నట్లు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కీసర, అంకిరెడ్డి పల్లిలలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు వంటి చోట్ల శుభ్రత స్థాయిని పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. ప్రతి వార్డులో శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, హరిత హారం కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం అంకిరెడ్డిపల్లి గ్రామ రచ్చబండ వద్ద గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా రోడ్డు వెడల్పు, గుంతలు, డ్రైనేజీ సదుపాయాలపై ప్రజలు తమ సమస్యలను వివరించారు. కమిషనర్ ప్రతి సమస్యను శ్రద్ధగా విని, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. తరువాత స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆటో డ్రైవర్ల వివరాలను ఆన్ లైన్ లో ప్రొఫైల్ చేయుటకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి డ్రైవర్ వివరాలు సమగ్రంగా నమోదు చేయడం వల్ల పారిశుద్ధ్య సేవల పర్యవేక్షణ సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛ ఆటో సేవలు ప్రజా ఆరోగ్యానికి పునాది అని, అందరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది, పుర ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పర్యటనలో పాల్గొని ప్రజల సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శుభ్రతే శ్రేయస్సుకు ప్రతీక అని అన్నారు. ప్రతి ప్రాంతం శుభ్రంగా ఉండేలా మనందరం బాధ్యతగా వ్యవహరిస్తేనే దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# 2026 ఫిబ్రవరి 17 నుంచి సీబీఎస్ ఈ ఎగ్జామ్స్



న్యూఢిల్లీ, : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్సీ) బోర్డు పరిధిలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వచ్చే ఏడాది జరగనున్న 10వ, 12వ తరగతి బోర్డు పరీక్షల షెడ్యూల్‌ను సీబీఎస్ఈ విడుదల చేసింది. ఈ మేరకు పరీక్షల పూర్తి షెడ్యుల్‌ను సీబీఎస్సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్ లో ఉంచింది. తాజా షెడ్యూల్ ప్రకారం సీబీఎస్సీ బోర్డు పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 17 నుంచి ప్రారంభంకానున్నాయి. మరోవైపు 2026 నుంచి పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు నిర్వహించనున్నట్లు ఇప్పటికే సీబీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకనుగుణంగా తాజా షెడ్యూల్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు రూపొందించింది. తాజా షెడ్యూల్ ప్రకారం పదో తరగతి పరీక్షలను తొలి విడతలో ఫిబ్రవరి 17 నుంచి మార్చి 6 వరకు, ఇక రెండో విడత పరీక్షలను మే 15 నుంచి జూన్ 1వరకు నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ కంట్రోలర్ (ఎగ్జామ్స్) సన్యం భరద్వాజ్ వెల్లడించారు. ఇక సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 17 నుంచి ఏప్రిల్ 9 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షల పూర్తి టైం టేబుల్ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఇక పరీక్షలు పూర్తయిన అనంతరం ప్రతి సబ్జెక్టు పరీక్షకు దాదాపు పది రోజుల తర్వాత సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమవుతుంది. ఇలా పూర్తి మూల్యాంకనం ప్రక్రియ 12 రోజుల్లో పూర్తవనుంది. అయితే ప్రస్తుతం బోర్డు విడుదల చేసిన పరీక్షల షెడ్యూల్ తాత్కాలికమైందని సీబీఎస్ఈ తెలిపింది. పాఠశాలల నుంచి తుది నివేదికలు సేకరించిన తర్వాత వాటి తుది షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు బోర్డు స్పష్టం చేసింది. కాగా ఈ ఏడాది దేశ వ్యాప్తంగా దాదాపు 45 లక్షలకు పైగా విద్యార్థులు 10, 12వ తరగతి పరీక్షలకు హాజరవనున్నట్లు బోర్డు తెలిపింది.


# సిరిసిల్లలో బూమ్ రాంగ్ అవుతోందా

**కరీంనగర్, తెలంగాణ దిశ :** కొంతకాలంగా సిరిసిల్ల కలెక్టర్ మీద భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయన ఎప్పుడు సిరిసిల్ల వెళ్ళినా సరే.. తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కేటీఆర్ అనుచర వర్గం కూడా ఆ కలెక్టర్ మీద అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో అడ్డగోలుగా అక్రమాలు జరిగాయని.. ఆ అక్రమాలను ప్రస్తుత సిరిసిల్ల కలెక్టర్ బయట పెడుతున్నారని.. రేవంత్ అందుకోసమే ఆయనను సిరిసిల్ల పంపించారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కేటీఆర్ ఏ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. ఆయన అనుచరులు ఏ స్థాయిలో మండిపడినప్పటికీ అక్కడి కలెక్టర్ మాత్రం తన శైలిని మాత్రం మార్చుకోలేదు. వాస్తవానికి కేటీఆర్ అనుచరులు చేసిన అక్రమాలను బయటికి తీసే క్రమంలో ఆయన అదే దూకుడు కొనసాగించి ఉంటే బాగుండేది. కానీ ఓ నిర్వాసితురాలి విషయంలో ఆయన వ్యవహరించిన తీరు ఏకంగా హైకోర్టు దాకా వెళ్ళింది. ఆయనకు మాత్రమే కాదు.. ప్రభుత్వానికి కూడా మొట్టికా యలు పడేలా చేసింది. సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా పనిచేస్తున్నారు.

# మాజీ సీఎం కుమారుడి అరెస్టు

న్యూఢిల్లీ, : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన భారీ లిక్కర్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ కొడుకు చైతన్య బఘేల్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో అంటి కరప్షన్ బ్యూరో , ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ సెప్టెంబర్ 24, బుధవారం చైతన్యతో పాటు మరో వ్యక్తి దీపెన్ చావ్డాను కూడా అదుపులోకి తీసుకున్నాయి. ఇద్దరినీ ప్రత్యేక ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కోర్టులో హాజరుపరిచారు, అక్టోబర్ 6 వరకు వారిని ఏసీబీ/ఈఓడబ్ల్యూ కస్టడీకి అప్పగించారు. 2019 నుంచి 2022 వరకు భూపేశ్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్ విలువ దాదాపు 2,500 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకారం, చైతన్య బఘేల్ ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించారు. ఈ కుంభకోణంలో సుమారు 1,000 కోట్ల రూపాయల అక్రమ ఆదాయాన్ని చైతన్య నిర్వహించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. అక్రమ నిధులను దాచడానికి, బదిలీ చేయడానికి ఇతర సభ్యులతో కలిసి కుట్ర పన్నినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ స్కామ్‌లో మద్యం అమ్మకాల నుంచి కమీషన్లు, చట్టవిరుద్ధమైన మద్యం అమ్మకాల ఆదాయం, రాష్ట్రంలో లాభదాయకమైన మద్యం వ్యాపారాన్ని నియంత్రించేందుకు డిస్టిలర్లతో కుమ్మక్కై లంచాలు తీసుకోవడం వంటివి ఉన్నాయి. చైతన్య బఘేల్ తరపు న్యాయవాది ఫైసల్ రిజ్వీ ఈ అరెస్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. చైతన్యపై ఎలాంటి ఆధారాలు లేకుండానే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఏసీబీ/ఈఓడబ్ల్యూ దాఖలు చేసిన ప్రధాన చార్జ్‌షీట్ ఆ తర్వాత సమర్పించిన అనుబంధ చార్జ్‌షీట్‌లలో చైతన్య పేరు నిందితుడిగా లేదని ఆయన స్పష్టం చేశారు. 45 మంది నిందితుల్లో 29 మందిని ఎప్పుడూ అరెస్ట్ చేయలేదని, ఎందుకు చైతన్యను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ప్రశ్నించారు. మరో నిందితుడు లక్ష్మీ నారాయణ్ బన్సాల్ ఇచ్చిన వాంగ్మూలంలోనే చైతన్య పేరు వచ్చిందని రిజ్వీ తెలిపారు.

# 40 వేలు పెరిగిన బంగారం..!



ముంబై, : బంగారం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. అమెరికా హెచ్-1బీ వీసా రుసుము పెంపుదల ప్రభావం కూడా దీనిపై కనిపిస్తోంది. రూపాయి విలువ మరింత దిగజారడంతో దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర రూ. 2,700 పెరిగి రూ. 1,18,900కు చేరుకుంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి గత మార్కెట్ సెషన్‌లో పది గ్రాములకు రూ. 1,16,200 వద్ద ముగిసింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం వల్లనే బంగారం ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత క్యాలెండర్ ఏడాదిలో బంగారం ధర 10 గ్రాములకు రూ. 39,950 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 బంగారం ధర రూ. 78,950 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. వెండి ధరలు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. కిలో వెండి రూ. 3,220 పెరిగి రూ. 1,39,600కు చేరి, సరికొత్త గరిష్ఠ స్థాయిని నమోదు చేసింది. ఈ క్యాలెండర్ ఏడాదిలో వెండి ధర ఏకంగా రూ.49,900 పెరిగింది. డిసెంబర్ 31న వెండి ధర రూ. 89,700గా ఉంది. మరోవైపు, డాలర్ మారకంతో రూపాయి మంగళవారం 47 పైసలు క్షీణించి 88.75కు పడిపోయింది. పసిడి పరుగులు ఒక్క రోజులోనే రూ. 2 వేలు పెరగడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీపావళి నాటికి బంగారం ధరలు భారీగా పెరుగుతాయని అంతా అనుకుంటే, దానికి ముందే ధరలు ఈ స్థాయికి చేరుకోవడం అందరికీ ఆందోళనకు గురిచేస్తోంది. బంగారం ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు. ముఖ్యంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి పెరిగిన ధరలు ఇబ్బందికరంగా ఉన్నాయనే చెప్పాలి.

# సూర్యారావు వర్సెస్ అమూల్య

**రాజమండ్రి, తెలంగాణ దిశ :** అన్నా చెల్లెళ్ల మాటల యుద్ధం, అన్నా దమ్ముళ్ల మధ్య మాటల తూటాలు తెలుగు రాష్ట్రాల్లో ఎప్పటికీ హాట్ టాపిక్ అవుతుంటాయి. సంచలనం.. ఎందుకంటే ఏపీలో అన్నా చెల్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిలా రెడ్డి రాజకీయ ప్రత్యర్థులుగా మారితే.. తెలంగాణాలో కేటీఆర్, కవిత ల మధ్య ఎటువంటి పొలిటికల్ వాతావరణం నెలకొందో చెప్పనక్కర్లేదు. ఇటువంటి పరిణామాలు కేవలం ముఖ్యమంత్రి స్థాయి కుటుంబాల్లోనే అనుకుంటే పొరపాటే... ఏపీలోని ఓ మాజీ మంత్రి ఇంట్లోనూ తండ్రి, కూతురు మధ్య ఓ చిన్నపాటి యుద్ధ వాతావరణమే నెలకొంది.. దీనికి అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గం వేదికగా మారింది.. మాజీ మంత్రి, వైసీపీ నేత గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్య కు రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడం హాట్ టాపిక్ అవుతోంది. పొలిటికల్ తెరమీద తండ్రి వర్సెస్ కూతురు కథ అందరి దృష్టిలో ఆసక్తిని నెలకొల్పింది.. రాష్ట్ర విభజన, నియోజకవర్గాల పునర్విభజనకు ముందు అల్లవరం ఎస్సీ కానిస్టెన్సీ టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి తొలిసారిగా ఎమ్మెల్యే అయిన గొల్లపల్లి సూర్యారావు 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి గెలుపొంది వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా కూడా పనిచేశారు.. ఆతరువాత కాంగ్రెస్ పార్టీకు రాజినామా చేసి మళ్లీ టీడీపీలో చేరి 2014 ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు.. 2019లో టీడీపీ తరపున పోటీచేసి ఓటమి చెంది 2024 ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకుని రాజోలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు.. ప్రస్తుతం ఆయన రాజోలు నియోజవకవర్గ వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.. ఈ పరిస్థితుల్లో టీడీపీ అధిష్టానం గొల్లపల్లి సూర్యారావుకు షాక్ నిచ్చే ప్రకటన విడుదల చేసింది.. టీడీపీ రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలను గొల్లపల్లి కుమార్తె గొల్లపల్లి అమూల్యకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.. దీంతో రాజోలు రాజకీయం రసవత్తరంగా మారింది.. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీచేసిన క్రమంలో గొల్లపల్లి సూర్యారావు కుటుంబం కూడా రాజోలు నియోజకవర్గంలో ఆయనకు సహకారంగా ప్రచారం చేసింది.. ఈక్రమంలోనే గొల్లపల్లి అమూల్య రాజోలు నియోజకవర్గంలో 2014 నుంచి 2024 వరకు రాజోలు టీడీపీ నాయకులతో, కార్యకర్తలతో పరిచయాలు పెంచుకోవడమే కాదు.. ఏకంగా గత అయిదేళ్లుగా నియోజవర్గ పరిధిలోని జగ్గన్నపేటలో నివాసం ఉంటోంది.. ఈక్రమంలోనే 2024 ఎన్నికల్లో టీడీపీ తరపున తాను బరిలో ఉన్నానంటూ టిక్కెట్టు కోసం దరఖాస్తు చేసుకోవడంతో కుటుంబంలో వివాదం మొదలయ్యింది. గొల్లపల్లి సూర్యారావు, ఆయన కుమారుడు శ్రీధర్‌లు అమూల్యను పూర్తిగా పక్కన పెట్టేసినట్లు ప్రచారం జరిగింది. ఒక దశలో రాజోలు టిక్కెట్టు అమూల్యకే ఇస్తున్నారంటూ ప్రచారం కూడా జరిగింది.. అయితే అనూహ్యంగా జనసేన తరపున జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో అత్యంత సన్నిహితంగా ఉండే మాజీ ఐఏఎస్ అధికారి దేవా వరప్రసాదరావు సీన్‌లోకి ఎంట్రీ ఇవ్వడంతో రాజోలు స్థానం జనసేన ఎగరేసుకుపోయింది.. ఈక్రమంలో అయోమయంలో పడిన గొల్లపల్లి సూర్యారావు వైసీపీ ఇచ్చిన ఆఫర్‌ను స్వీకరించి రాజోలు నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే ఆయన కుమార్తె గొల్లపల్లి అమూల్య మాత్రం టీడీపీలోనే కొనసాగుతూ చురుగ్గా వ్యవహరించింది.. దీంతో పార్టీ అధిష్టానం దృష్టిలో గుర్తింపు పొంది ఇప్పుడు నియోజకవర్గ ఇంచార్జ్ స్థాయిని అందుకున్నారు.. రాజోలు నియోజకవర్గంలో జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యే దేవవరప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తుండగా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా గొల్లపల్లి సూర్యారావు ఉన్నారు. మధ్యలో వైసీపీకు పూర్తి ఆపోజిట్ పార్టీగా ఉన్న టీడీపీ నుంచి ఆయన కుమార్తె అమూల్య ఉండడం వైసీపీకు కొరకరాని కొయ్యలా మరిందంటున్నారు.. ఐవీఆర్ ఎస్ ద్వారా నియోజకవర్గంలో అభిప్రాయ సేకరణ చేపట్టిన టీడీపీ అధిష్టానంకు అమూల్య కు మద్దతు తెలుపుతూ 70 శాతంకు పైగా తమ అంగీకారం తెలిపారని తెలుస్తోంది.. పైగా పార్టీ బలోపేతంకు కృషిచేస్తూనే ప్రభుత్వం కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జనసేన ఎమ్మెల్యే వరప్రసాదరావుతో కలిసి పనిచేస్తానని అమూల్య ప్రకటించారు. దీంతో రాజోలు నియోజకవర్గంలో తండ్రీకూతుర్ల మధ్య మాటల యుద్ధం ఏస్థాయిలో ఉంటుందో అంటూ చర్చించుకుంటున్న పరిస్థితి

# కొత్త వాఃహనాలకు రోడ్ సేఫ్టీ ట్యాక్స్



హైదరాబాద్, : కొత్త వాహనాలు కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నారా?? అయితే మీరు మరో కొత్త ట్యాక్స్ కట్టేందుకు సిద్ధం కావాల్సిందే?! ప్రస్తుతం ఉన్న వెహికిల్ లైఫ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ ప్రీమియం ఇలా అనేక పలు రకాల ట్యాక్సులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే వీటికి తోడుగా మరో ట్యాక్ రాబోతుంది. ఇదే అంశంపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.కొత్తగా కొనుగోలు చేసే వాహనాలపై రోడ్డు భద్రతా సెస్(రోడ్ సేఫ్టీ ట్యాక్స్) విధించాలని రవాణాశాఖ నిర్ణయించింది. ఈ కొత్త ప్రతిపాదనకు సర్కార్ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు తెలిసింది. అయితే ఈ ట్యాక్స్ అమల్లోకి రావాలంటే? చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఇదే అంశంపై ప్రభుత్వం కసరత్తు షురూ చేసింది. శాసనసభ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తర్వాత? ఈ ట్యాక్స్ ను అమల్లోకి తీసుకురావాలని చూస్తోంది.ఈ కొత్త ట్యాక్స్ నిర్ణయం అమల్లోకి వస్తే?. వాహన రకాన్ని బట్టి ట్యాక్స్ మారుతుంది. కనిష్ఠంగా రూ.2 వేలు ఉంటుందని తెలుస్తోంది. గరిష్ఠంగా రూ.10 వేల వరకు రోడ్డు భద్రత సెస్ కింద వసూలు చేస్తారు. ఈ సెస్సును కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలోనే వసూలు చేయాలని రవాణాశాఖ ప్రతిపాదించింది.రోడ్డు భద్రతపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆదేశాల మేరకు ఈ తరహా నిర్ణయం తీసుకున్నట్లు రవాణశాఖ వర్గాలు చెబుతున్నాయి. రోడ్డు భద్రతా చర్యల అమలు కోసం ఈ సెస్ ను ప్రతిపాదిస్తున్నట్లు తెలుపుతున్నాయి. ఇలా వచ్చే ఆదాయాన్ని రోడ్డు భద్రతా కార్యక్రమాల నిర్వహణకు మాత్రమే ఖర్చు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనలు వెలువడే సూచనలున్నాయి.అన్ని రకాల వాహనాలకు కాకుండా? కొన్నింటికి మాత్రమే ఈ ట్యాక్స్ ను విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు వినియోగించే వాహనాలతో పాటు ఆటో కార్మికుల జీవనోపాధికి ఉపయోగించే వాహనాల్ని ఈ ట్యాక్స్ నుంచి మినహాయించే అవకాశం ఉంది. రవాణాశాఖ అధికారికంగా విడుదల చేసే వివరాల తర్వాత? ఈ విషయంలో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రియల్ రంగంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్

హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్ మాత్రమే గుర్తుకు వచ్చేది. ఆ తర్వాత ట్యాంక్ బండ్.. బుద్ధుడి విగ్రహం.. ఇలా రకరకాల ఐకానిక్ సింబల్స్ వచ్చేసాయి. ఇప్పుడైతే దుర్గం చెరువు వంతెన.. పెద్దపెద్ద ఆకాశ హర్మ్యాలు సరి కొత్తగా చోటుచేసుకున్నాయి. మై హోం, తాజాగా అరబిందో ఇవన్నీ కూడా రియల్ ఎస్టేట్ బిజినెస్ లో సరికొత్త బెంచ్ మార్క్ సృష్టిస్తున్నాయి.

పెద్దపెద్ద అపార్ట్మెంట్స్ కట్టి.. వాటిలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించి దుమ్మురేపే రేంజ్ లో విక్రయిస్తున్నాయి. తెలంగాణలో ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీ హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ డౌన్ అయిందని గగ్గోలు పెడుతుంది. కానీ అందులో ఏమాత్రం వాస్తవం లేదు. ఎందుకంటే అరబిందో ఫార్మా కట్టిన కోహినూర్ అపార్ట్మెంట్స్ లో ఒక్క ఫ్లాట్ విలువ దాదాపు 6 కోట్లు.. దాని పక్కనే యశోద హైటెక్ సిటీ బ్రాంచ్ ఉంటుంది.

కోహినూర్ అపార్ట్మెంట్లోని 25వ అంతస్తుకు వెళ్లి చూస్తే హైదరాబాదు నగరం మొత్తం సగం కనిపిస్తూ ఉంటుంది.ఒకప్పుడు ముంబై, గుర్గావ్, నోయిడా ప్రాంతాల్లోనే అపార్ట్మెంట్లకు బీభత్సంగా రేట్లు ఉండేవి. ఇప్పుడు అవన్నీ కూడా హైదరాబాద్ ముందు జుజుబి అయిపోయాయి. చివరికి అంతటి ట్రంప్ కూడా హైదరాబాదులోనే రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నాడు అంటే ఏ స్థాయిలో డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.. విస్తారంగా భూములు.. నడ మంత్రపు సిరికి సంకేతంగా కొత్త కొత్త ఉద్యోగాలు.. అంతకుమించి అనే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు.. ఇవన్నీ కలగలిసి హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సరికొత్త వైపుగా తీసుకెళ్తున్నాయి. ఇది ఎంతవరకు వెళుతుంది.. ఎక్కడి వరకు దారి



తీస్తుంది.. ఇంకా ఏ స్థాయిలో పెరుగుతుందనేది ఎవరూ చెప్పలేరు.వాస్తవానికి ఇంతటి ఖరీదైన ఆకాశ హర్మ్యాలలో పెద్ద పెద్ద వాళ్ళు ఉంటారు. కోట్లకు పడగలెత్తిన వారు నివాసం ఉంటారు. కానీ అందులో పాత్రికేయులకు స్థానం ఉంటుందా? ఈ ప్రశ్నకు ఉంటుందనే సమాధానమే వస్తోంది. ఎందుకంటే ఇటీవల కాలంలో పాత్రికేయులు కూడా రాజకీయ నాయకులను మించిపోయారు. అడ్డగోలు సంపాదనకు అలవాటు పడ్డారు. నీరా రాడియా ను మించి లాబీయింగ్ చేస్తున్నారు. అందువల్లే కోట్లకు కోట్లు సంపాదించి ఈ స్థాయికి ఎదుగుతున్నారు. అరబిందో ఫార్మా కంపెనీ కోహినూర్ అపార్ట్మెంట్లను నిర్మించిన నేపథ్యంలో.. అందులో ఉన్న ఫ్లాట్లు హాట్ కేకుల మాదిరిగా అమ్ముడు పోయాయట. ఇదే ఉత్సాహంతో మరిన్ని ప్రాజెక్టులను చేపట్టేందుకు అరబిందో కంపెనీ రెడీ అయిందట. ఫార్మా కంపెనీ కంటే ఇందులోనే ఎక్కువగా లాభాలు వస్తూ ఉండడంతో ఇంకా రెట్టించిన ఉత్సాహంతో ఫ్లాట్లు కట్టాలని నిర్ణయించిం దట. ఎంతైనా హైదరాబాద్ చాలా గ్రేట్.. ఎందుకంటే ఇప్పుడు చాలా రిచ్ అయిపోయింది. ఇక్కడ పుట్టి.. ఇక్కడ పెరిగిన వారికి దూరమైపోయింది.. ఎక్కడి నుంచి వచ్చి స్థిరపడిన వారికి బాగా దగ్గర అయిపోయింది. ఎందుకంటే అదంతా డబ్బు మహిమ.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



### సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యత లేమి...?
### సీసీ రోడ్ల నిధులు దుర్వినియోగం
### పనులను త్వరగా పూర్తి చేయాలి
### రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల డిమాండ్
### మున్సిపల్ కమిషనర్ కు వినతి

**భద్రాద్రి కొత్తగూడెం , తెలంగాణ దిశ :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల నిర్మాణా ల్లో నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్లు కచ్చితంగా పాటించాలని, రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనుల పురోగతిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, సెంట్రల్ లైటింగ్ పనులలో నాణ్యత లేమి కనిపిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ నాయకురాలు షబానా విలేకరుల తో మాట్లాడారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సిబ్బంది వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా చూడాలన్నా రు. రాజీవ్ గాంధీ నగర్ లో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా కమిషనర్లు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.అలాగే మునిసిపా లిటీలో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించాయని ఆరోపించారు. నాసిరకం విద్యుత్ పరికరాల వాడకం వంటి లోపాలతో సెంట్రల్ లైటింగ్ పనులు సాగుతున్నాయని, దీనికి కొందరు అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తి కారణమని పేర్కొన్నా రు. మరోవైపు సిసి రోడ్డు పనులలో అధికా రులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొందరి అండదండలతో నాసి రకంగా పనులు జరుగుతున్నాయని,ఈ పనులపై విచారణ జరిపించి గుత్తేదారులు, ఏఈపైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాసిర కంగా అభివృద్ధి పనుల ను చేపట్టి ప్రజాధనం వృథా చేస్తే స హించేది లేదని, హెచ్చరించారు.త్వరలోనే క్వాలిటీ కంట్రోల్ అధికారులకు, మున్సిపల్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి నాయకులు కోరి శ్యామల, రెడ్డీబోయిన రేణుక, దేరంగుల సుజత,కన్నాపురం వసంత, డాకూరి సౌజన్య, కన్నాపురం శైలజ తదితరులు పాల్గతదితరులు

# 42 శాతం రిజర్వేషన్ తో కేటాయింపులు

## వ్యూహ రచనల్లో పొలిటికల్ పార్టీలు

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఈ నెలాఖరులోపు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాల్సిన గడువు సమీపిస్తుండటంతో ప్రభుత్వం ఎన్నికల కసరత్తును మొదలెట్టింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్నికల నిర్వహణలో భాగంగా జెడ్పిటిసి( జడ్పీ చైర్మన్) ఎంపీటీసీ( ఎంపీపీ) సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్లకు అంతర్గత ఆదేశాలు జారీ చేశారు.బీసీలకు కుల గణన సర్వే ద్వారా నలభై రెండు శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు 2018 లో కేటాయించిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని పలు డైరెక్షన్ల ఆయన సూచించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా జడ్పీ సీఈవో, పంచాయతీ అధికారి, ఎంపీడీఓలు జిల్లా, మండలం, గ్రామాల వారి గా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రిజర్వేషన్లకు సంబంధించింది పూర్తి వివరాలను ఎక్కడ బయటకు ఒక్క కుండ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సీరియస్గా జిల్లా కలెక్టర్ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల అంశంపై సంబంధిత అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు మెజార్టీగా మార్పులు చేర్పులు కానున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు, 2024 కులగణన ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా మండలాల వారిగా కులాల జనాభా లెక్కల పై అధికారులు దృష్టి సారించి వివరాలను సేకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో కేటాయించిన రిజర్వేషన్లను 2006, 2013, 2019ను సైతం పరిగణలోకి తీసుకొని రొటేషన్ సిస్టంలో కొత్త రిజర్వేషన్ల జాబితాలను రూపొందిస్తున్నారు. ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% సీట్లు కేటాయించేందుకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ లెక్కలను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు మార్పులు చేర్పులు చేయనున్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రిజర్వేషన్లను పదేళ్లుగా అమలు చేయాలని జీవో తీసుకొచ్చింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసి రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలుకు కార్యచరణ సిద్ధం చేసింది. బీసీ, ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన తర్వాతే మిగిలిన స్థానాలు జనరల్ కేటాయించి.. అందులో మొత్తం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించనుంది. వాళ్ళ లెక్కన జిల్లా వ్యాప్తంగా మొత్తం రిజర్వేషన్ సిస్టం మారుతుంది. దీంతో స్థానిక పోరు ఎన్నికల్లో ఏ గ్రామం, మండలం, జిల్లాలో ఎవరికి రిజర్వేషన్ కేటాయించబడతాయని పలువురు ఆశావహులు ఆసక్తిగా ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్రస్థాయిలో పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి జిల్లా జడ్పీ చైర్మన్లకు రిజర్వేషన్లు ఖరారు చేయగా, జిల్లా స్థాయిలో కలెక్టర్లు జెడ్పిటిసి ఎంపీపీ, ఎంపీటీసీలో స్థానాలకు రిజర్వేషన్లు కేటాయిస్తారు..

## స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులను నియమించిన... పెద్ది

**నర్సంపేట, తెలంగాణ దిశ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికల పరిశీలకులను నియమించారు.మండల ఎన్నికల కమిటీలను,మండల పార్టీ అధ్యక్షులను గ్రామా కమిటీలను సమన్వయపరుస్తూ,పార్టీ విజయానికి కృషి చేయాలని పెద్ది కార్యకర్త లకు పిలుపునిచ్చారు. మండలాల వారిగా ఎన్నికల పరిశీలకులు.చెన్నా రావుపేట మండలం గుగూలోత్ రామస్వామినాయక్,నెక్కొండ మండలం, రాయి డి రవీందర్ రెడ్డి,ఖానాపురం మండలం నల్లా మనోహర్ రెడ్డి,నర్సంపేట రూరల్ మండలం నామాల సత్యనారా యణ,నల్లబెల్లి మండలం,మునిగల వెంకట్ రెడ్డి,దుగ్గొండి మండలం నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ లను నియామకం చేశారు.

## సొమ్ము ఒకరిది, సోకు ఇంకొకరిది, అన్నట్లుంది కౌశిక్ రెడ్డి, వ్యవహారం

### మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి

**జమ్మికుంట, తెలంగాణ దిశ :** హుజురాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్ల రూపాయల భారీ నిధులు కేటాయించింది. ఈ నిధులు రెండు మున్సిపాలిటీల అభివృద్ధి పనులకు కేటాయించింది అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వాసల రామస్వామి, పేర్కొన్నారు. “ఈ నిధుల వెనుక వొడితల ప్రణవ్ బాబు కష్టమే ఉంది. ఆయన పట్టు, పట్టుదల లేకపోతే హుజురాబాద్కు రూపాయి కూడా రావు. ఆయన కృషే నేడు 30 కోట్ల రూపాయల వర్షం కురిపించింది” అని రామస్వామి స్పష్టం చేశారు.అయితే.. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మాత్రం ప్రజల్లో పెద్ద నవ్వుల వర్షం కురిపిస్తున్నాయని,30 కోట్లు నేనే తెచ్చాను” అని ఆయన చెప్పుకోవడం చూసి వాసల రామస్వామి, ఘాటు వాక్యాలు వేశారు %-%అయ్యా, నిజంగా నువ్వే తెచ్చావా? సొమ్ము ఒకరి కష్టం %-% సోకు ఇంకొకరి నోటిమాట అనుకోవాలా?” అని ఎద్దేవా చేశారు. ప్రణవ్ బాబు కష్టానికి ఆయన క్రెడిట్ తీసుకోవడం అంటే వేరే ఎవరో విందు వడ్డించి, నువ్వు వచ్చి తినేసి, ‘నేనే వండి పెట్టాను’ అని చెప్పుకోవడమే!” అంటూ సెటైర్లు విసిరారు.హుజురాబాద్ అభివృద్ధికి ప్రజలు ప్రణవ్ కృషిని గుర్తించి, కౌశిక్ రెడ్డిని మాత్రం ‘కామెడీ పీస్’గా గుర్తుంచుకుంటారని వాసాల రామస్వామి, ఎద్దేవా చేశారు..


# అమెరికా వద్దంటోంది..
# ఐదు దేశాలు... రా రమ్మంటున్నాయ్



ముంబై, : అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి ‘ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)’ ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం. ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు. ప్రయాణం...భారమే: మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి.2025 సెప్టెంబర్అక్టోబర్ మధ్య అమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా,

ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి? మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.ఈ ఏడాది ధరల ట్రెండ్స్..: ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీక్‌డేస్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495 670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్ల) వరకు పెరిగే అవకాశం. మంగళవా రం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి.

# వాయిదా వేద్దాం..



ప్రస్తుత డిజిటల్ యుగంలో.. చాలామంది స్మార్ట్‌ఫోనే ప్రపంచంగా బతికేస్తున్నారు. ఉదయం లేవగానే.. ఫోన్‌ను చేతిలోకి తీసుకుంటున్నారు. మంచం మీదినుంచే.. సోషల్ మీడియా మెసేజ్‌లు, తాజా వార్తలను తనిఖీ చేస్తున్నారు. అయితే, ఈ అలవాటు మెదడు పనితీరుపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన న్యూరో సైంటిస్ట్‌లు హెచ్చరిస్తున్నారు. ఉదయాన్నే ఫోన్‌లో తలదూర్చడం వల్ల.. ఆలోచనా విధానం, సృజనాత్మక సామర్థ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు. ఉదయం మేల్కొన్న తర్వాతి మొదటి 15-20 నిమిషాలు మెదడుకు చాలా ముఖ్యమైన సమయం. అప్పుడే మెదడు 'పీక్ న్యూరోప్లాస్టిక్ మోడ్'లోకి ప్రవేశిస్తుంది. అంటే.. ఏదైనా నేర్చుకోవడానికి, మార్పులను స్వీకరించడానికి మెదడుకు ఉండే సామర్థ్యం. రాత్రంతా నిద్రలో ఉండి.. ఉదయాన్నే మేల్కొన్నప్పుడు ఈ సామర్థ్యం అత్యధిక స్థాయిలో ఉంటుందట. కాబట్టి, ఏదైనా ప్రేరణ కలగడానికి, దృష్టిని మెరుగుపరుచుకోవడానికి, లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, సృజనాత్మకంగా ఉండటానికి.. మెదడుకు ఇదే సరైన సమయమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కానీ, ఆ సమయంలో ఫోన్‌తో గడపడం వల్ల.. మెదడు సృజనాత్మక ఆలోచనలపై ప్రభావం పడుతుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా.. ఉదయాన్నే ఏదైనా ఇబ్బందికర సమాచారం, వార్తల గురించి విన్నప్పుడు మెదడు 'హై అలర్ట్' మోడ్‌లోకి వెళ్తుందట. మంచం మీదినుంచి లేవడానికి ముందే.. మెదడులో ఆందోళన, ఒత్తిడి పెరుగుతుందట. దీనిని నివారించడానికి '20 నిమిషాల ట్రిక్'ను అనుసరించాలని చెబుతున్నారు. నిద్ర లేచిన వెంటనే కాకుండా ఫోన్‌ను చూడటాన్ని 20 నిమిషాలు ఆలస్యం చేయాలని చెబుతున్నారు. మొదటి 20 నిమిషాలు ప్రశాంతంగా, సానుకూలంగా ఏదో ఒక పనిచేయాలని సూచిస్తున్నారు. చిన్నపాటి ఎక్సర్‌సైజ్‌లు చేయడం, రోజువారీ చేయాల్సిన పనుల లిస్ట్‌ను తయారు చేసుకోవడం, ప్రధాన లక్ష్యాల గురించి ఆలోచించడం చేయాలని అంటున్నారు. ఈ చిన్న మార్పు.. మెదడుపై సానుకూల ప్రభావం చూపుతుందనీ, ఏకాగ్రత, సంతోషం పెరుగుతాయనీ చెబుతున్నారు.

# వేళ్ల మధ్య దురద, పగుళ్లు ఇలా పోగొట్టుకోండి..



వాతావరణంలో తేమ పెరిగి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వీటిలో సాధారణంగా కనిపించే ఒక సమస్య కాలి వేళ్ళ మధ్య ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా పాదం పగు ళ్లు. దీనివల్ల చాలాసార్లు కాలి వేళ్ళ మధ్య విపరీతమైన దురద వస్తుంది, చర్మం పగులుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే చాలు.

ఆవాల నూనె, వెల్లుల్లి : 2-3 వెల్లుల్లి రెబ్బలను ఆవాల నూనెలో వేసి వేడి చేయాలి. చల్లారిన తర్వాత ఈ నూనెను కాలి వేళ్ళ మధ్య రాయాలి. ఆవాలు, వెల్లుల్లిలో ఉండే యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు పగుళ్లను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి. ఈ పద్ధతిని సాధారణంగా చాలా మంది ఉపయోగిస్తారు.


రావి చెట్టు బెరడు నీరు : రావిచెట్టు ఎండుబెరడునునీటిలో మరిగించాలి. ఆ గోరువెచ్చని నీటితో రోజుకు రెండుసార్లు 10-15 నిమిషాల పాటు పాదాలను కడగాలి. రావి బెరడులో యాంటీసెప్టిక్ గుణాలు ఉంటాయి, ఇవి గాయాలను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి.

పసుపు, కొబ్బరి నూనె : 1 చెంచా పసుపులో కొద్దిగా కొబ్బరి నూనె కలిపి పేస్ట్‌గా చేసి, పగుళ్లు లేదా ఇన్‌ఫెక్షన్ ఉన్న చోట రోజుకు రెండుసార్లు రాయాలి. పసుపు ఇన్‌ఫెక్షన్లను తొలగిస్తుంది కొబ్బరి నూనె తేమను అందించి చర్మం పొడిగా మారకుండా చూస్తుంది.

వేప ఆకుల మరిగించిన నీరు : 10-15 వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటితో రోజుకు రెండుసార్లు పాదాలను కడగాలి. వేపకు శక్తివంతమైన యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలు ఉన్నాయి, ఇవి చర్మ సమస్యలను దూరం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి.

# లక్షణాలు గుర్తిస్తే.. ప్రమాదం దూరం

క్యాన్సర్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా క్యాన్సర్ మహమ్మారి అందర్నీ ప్రమాదంలోకి నెట్టేస్తున్నది. అయితే క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రమాదాన్ని తగ్గించొచ్చు. సరైన సమయంలో వైద్యం తీసుకుంటే ప్రాణాపాయస్థితి నుంచి బయటపడి, సాధారణ జీవితం గడపొచ్చు. చాలామంది క్యాన్సర్ లక్షణాలపై అవగాహన లేక సమస్యను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ పది లక్షణాలను గమనించి, వెంటనే వైద్యుణ్ని సంప్రదిస్తే.. ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చు.



అకస్మాత్తుగా బరువు తగ్గడం: ఒకే నెలలో నాలుగైదు కిలోలు తగ్గుతున్నారంటే జాగ్రత్త పడాలి. కిలోల కొద్దీ బరువు ఒకేసారి తగ్గితే, అది కడుపు, అన్నవాహిక, ఊపిరితిత్తులు, క్లోమ క్యాన్సర్ లక్షణం కావచ్చు.

ఎక్కువ అలసట: చిన్నచిన్న పనులకే ఎక్కువగా అలసిపోతున్నా, అది క్యాన్సర్ లక్షణం కావచ్చు. లుకేమియా లేదా లింఫోమా వంటి బ్లడ్ క్యాన్సర్లలో కూడా ఈ లక్షణం ఉంటుంది.

కణుతులు: మెడ, చంక మొదలైన చోట్ల కొత్తగా గడ్డలు కనిపించినా, లేదాచిన్న గడ్డలుగట్టిపడినా,పెద్దగాపెరిగినా వెంటనేడాక్టర్‌ను సంప్రదించాలి. అదిరొమ్ము,వృషణాలు,శోషరస సంబంధితక్యాన్సర్ కావచ్చు.

చర్మం-పుట్టుమచ్చల్లో మార్పు: కొత్త పుట్టుమచ్చలు పుట్టుకురావడం, పాత మచ్చల రంగు, పరిమాణంలో మార్పులు, వాటిలోంచి రక్తం రావడం లాంటివి క్యాన్సర్ లక్షణాలుగా చెబుతారు. అందుకే చర్మ సమస్యలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయొద్దు.

బ్లీడింగ్ ప్రమాదమే: మూత్రం, మలం, వాంతి, దగ్గులో రక్తం కనిపిస్తే, వెంటనే అప్రమత్తం అవ్వాలి. అవన్నీ మూత్రాశయ, పెద్దపేగు, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు దారితీసే అవకాశాలు ఉంటాయి.

ఆగని దగ్గు: వారాలు గడిచినా దగ్గు తగ్గకుండా, రక్తం పడుతున్నట్లయితే అది కేవలం ఇన్ఫెక్షన్ కాకపోవచ్చు. గొంతు, ఊపిరితిత్తులు, థైరాయిడ్ క్యాన్సర్‌కు సూచన అనుకొని జాగ్రత్తపడటం మంచిది.

అజీర్తి-మింగడంలోఇబ్బంది: ఆహారం మింగడంలో ఇబ్బందిగా ఉన్నా,ఛాతీలోమంట, అజీర్తి సమస్యలుదీర్ఘకాలంగా ఉంటే,వెంటనే అప్ర మత్తం అవ్వాలి. అది గొంతు,కడుపు,అన్నవాహికక్యాన్సర్‌కు దారితీయొచ్చు.

విసర్జన వేళల్లో మార్పులు: మల విసర్జన సమయాల్లో మార్పులు, అతిసారం, మలబద్ధకం, మలంలో రక్తం, మూత్రంలో మంట మొదలైనవి మూత్రాశయ, పెద్దపేగు, వీర్యగ్రంథి క్యాన్సర్ లక్షణాలు. వీటిలో ఏవి ఎక్కువ రోజులున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

విపరీతమైన నొప్పి: ఎముకలు, క్లోమం, అండాశయాల్లో క్యాన్సర్ ఉన్నప్పుడు.. కడుపు, వీపు లేదా కీళ్లలో నొప్పి విపరీతంగా ఉంటుంది. రోజులు గడిచినా ట్యాబ్లెట్లతో తగ్గకుంటే, వైద్యుణ్ని కలవడం అవసరం. రాత్రుళ్లు చెమటలు: తరచూ జ్వరం, రాత్రుళ్లు చెమటలు పట్టడం, వరుసగా ఇన్ఫెక్షన్లు లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలు అయ్యుండొచ్చు. ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన కంగారు పడాల్సిన అవసరం లేదు. ఇవి దీర్ఘకాలం కొనసాగితే మాత్రం జాగ్రత్తపడటం తప్పనిసరి. కీడెంచి మేలెంచడం మంచిది కదా! ఈ తరహా లక్షణాలు వారాల తరబడి అలాగే కొనసాగుతూ ఉంటే.. వైద్యుణ్ని సంప్రదించడం తప్పనిసరి. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోకుండా ఉంటుంది.

# యువతలో గుండెపోటులు ఎందుకు..!



హైదరాబాద్, : ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి? ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గా మనోళ్లు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి.తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్లు దాటినప్పటి నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం- హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుండా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవచ్చు. యువతలో గుండెపోటు నివారించడా నికి పండ్లు, కూరగాయలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతు న్నారు. కార్డియాక్ అరెస్టు కావడమే ఇలాంటి ఘటనలకు కారణం.రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు. స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.

# రాత్రి పూట యాలకుల పాలను తాగితే ఎన్నో లాభాలు..



యాలకులు మన వంట ఇంట్లో సుగంధ ద్రవ్యాలుగా ఎప్పటి నుంచో ఉన్నాయి. మసాలా వంటకాల్లో యాలకులను ఎక్కువగా వేస్తుంటారు. చికెన్, మటన్ తోపాటు శాకాహార మసాలా వంటకాలు, స్వీట్లలో యాలకులను ఉపయోగిస్తారు. దీంతో వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే యాలకులను రాత్రి పూట పాలలో మరిగించి ఆ పాలను తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. యాలకుల పాలను రోజూ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. యాలకుల పాలను తాగడం వల్ల ట్రిప్టోఫాన్ లభిస్తుంది. ఇది ఒక అమైనో యాసిడ్. నిద్రను ప్రేరేపిస్తుంది. శరీరంలో సెరొటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి ఉన్నవారు రాత్రి పూట యాలకుల పాలను తాగితే ప్రయోజనం ఉంటుంది.

మానసిక ఆరోగ్యానికి..: యాలకుల పాలను తాగడం వల్ల నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి డిప్రెషన్ నుంచి బయట పడతారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా మారి యాక్టివ్ గా ఉంటుంది. మరుసటి రోజు ఉత్తేజంగా పనిచేస్తారు. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ, కడుపు నొప్పి ఉన్నవారు ఈ పాలను తాగితే ఎంతగానో ప్రయోజనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. యాలకుల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో

## కచ్చితంగా రోజూ తాగండి..!

కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

బీపీ తగ్గేందుకు..: యాలకుల్లో పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. యాలకుల పాలను తాగడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షించుకోవచ్చు. గుండె సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా గుండె పోటు రాకుండా ఉంటుంది. యాలకుల్లో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకుల పాలను సేవిస్తే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

వాపులు, నొప్పులకు..: యాలకుల పాలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ సమస్య తగ్గుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలకుల పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. క్యాల్షియం, ప్రోటీన్లు, విటమిన్ డి, అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మెటబాలిజం పెరిగేలా చేస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒక కప్పు పాలలో 2 లేదా 3 యాలకులను వేసి బాగా మరిగిస్తే యాలకుల పాలు రెడీ అవుతాయి. కాస్త తేనె కలిపి తాగితే రుచిగా ఉండడమే కాదు, అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

# పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలం



ఈ సీజన్‌లో సహజసిద్ధంగా లభించే పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుట్టగొడుగుల్లో సెలీనియం, విటమిన్ సి, కోలిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు, పుట్టగొడుగుల్లో ప్రోటీన్, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఫైబర్ కూడా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి కణం, కణజాల నష్టాన్ని నిరోధించడంలో సహాయపడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. ఇందులో ఉండే విటమిన్ డి ఎముకలు, కీళ్ల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. పుట్టగొడుగుల్లో ఎర్గోస్టెరాల్ అనే 'ప్రోవిటమిన్' ఉంటుంది. ఇవి సూర్యరశ్మికి గురైన తర్వాత విటమిన్ డిగా మారుతుంది. విటమిన్ డి సాంద్రతను పెంచడంలో ఇది సహాయపడుతుంది. పుట్టగొడుగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, బి-కాంప్లెక్స్ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. బీటా-గ్లూకాన్ అనేది పుట్టగొడుగుల్లో సాధారణంగా కనిపించే ఒక కరిగే ఫైబర్. ఈ కరిగే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుట్టగొడుగుల్లో గ్లూటాతియోన్, విటమిన్ సి, సెలీనియం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలు రాకుండా సహాయపడతాయి.

# సినిమా..

## 150 కోట్ల నుంచి 300 కోట్లకు..
# పెళ్లితో పీక్‌లో స్టార్ కపుల్



**ఒక** స్టార్ లైఫ్ లో సెటిలయ్యాడా లేదా ఎలా చెప్పగలం. అతడి సక్సెస్ రేటు- ఫ్యాన్ ఫాలోయింగ్, సొంత గృహాలు- హెూదా, పారితోషికం, లగ్జరీ కార్లు, వ్యాపారాల్లో పెట్టుబడులు, భవిష్యత్ కమిట్ మెంట్లు.. ఇవన్నీ చూడాలి. ఆ రకంగా చూస్తే,



ఇప్పుడు విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న అలయెన్స్ లైఫ్ లో ఫుల్ గా సెటిలైనట్టేనని ఫైనాన్షియల్ ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. ఈ జంట నికర ఆస్తుల విలువ సుమారు 150 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. విజయ్ దేవరకొండ ఒక్కో సినిమాకి 15 కోట్ల మేర పారితోషికం అందుకుంటుంటే, రష్మిక మందన్న ఏడాదికి నాలుగైదు సినిమాల్లో నటించేస్తూ ఏకంగా ఒక్కో సినిమాకి 4 నుంచి 12 కోట్ల వరకూ అం దుకుంటోంది. బాలీవుడ్ లో సికందర్ సినిమాలో నటించినందుకు 13 కోట్లు అందుకుందని సమాచారం ఉంది. పుష్ప 2 కోసం 10 కోట్లు అందుకున్న రష్మిక తదుపరి బాలీవుడ్ చిత్రాలకు భారీ మొత్తంలో పారితోషికాలు అందుకుంటోంది. విజయ్ కి జూబ్లీహల్స్ లో 15 కోట్ల ఖరీదైన సొంత ఇల్లు ఉంది. అలాగే ఖరీదైన కార్లు అతడి సొంతం.రూ.65 -68 లక్షల విలువైన బీ ఎండబ్ల్యూ 5 సిరీస్, రూ.75 లక్షల విలువైన ఫోర్డ్ ము స్తాంగ్, రూ.64 లక్షల విలువైన రేంజ్ రోవర్ , రూ.85 లక్షల విలువైన వోల్వో %శజ%90 ఉన్నాయి. దేవరకొండ నికర ఆస్తుల విలువ సుమారు 70 కోట్ల వరకూ ఉంటుందని ఒక అంచనా. బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు రూ.1 కోటి, ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు దాదాపు రూ.40 లక్షలు సంపాదిస్తాడు. అతడు రౌడీ బ్రాండ్ దుస్తులను యూత్ లో బాగా ఎక్కించాడు. అతడికి ఇది కూడా ఒక ప్రధాన ఆదాయవనరుగా మారింది. రష్మిక మందన్న నికర ఆస్తుల విలువ సుమారు 66 కోట్లు. ఈ బ్యూటీకి బెంగళూ రులోరూ. 8 కోట్ల విలువైన విలాసవంతమైన ఇల్లు, ముంబై, గోవా, కూర్గ్ (స్వస్థలం), హైదరాబాద్ (మెట్టినిల్లు)లలో ఆస్తులు ఉన్నాయి. ఖరీదైన కార్లు తన గ్యారేజీలో ఉన్నాయి. ఆడి క్యూ3, రేంజ్ రోవర్ స్పోర్ట్, టయోటా ఇన్నోవా, హ్యుందాయ్ క్రెటా, మెర్సిడెస్-బెంజ్ సి-క్లాస్ కార్లను తన సొంతం చేసుకుంది. విజయ్ - రష్మిక ఔటిం గుల కోసం ఖర్చు లక్షల్లోనే ఉంటుంది. ఈ జంట నిశ్చితార్థం సైలె ంట్ గా కానిచ్చేసి, ఫిబ్రవరిలో మనువాడేందుకు అద్భుతమైన డెస్టినే షన్ వెడ్డింగ్ వెతుకుతున్నారని కథనాలొస్తున్నాయి. దాదాపు 150 కోట్ల నికర ఆస్తులు ఉన్న ఈ జంట, తమ ఆదాయాన్ని నాలుగైదేళ్లలోనే డబుల్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# నారీ నారీ వాష్ రూమ్ వార్ హైలైట్



రెండు జంటలు.. వారి మధ్య మకతిక ప్రేమకథలతో బాలీవుడ్ లో చాలా సినిమాలొచ్చాయి. హిందీ చిత్రసీమ స్ఫూర్తితో తెలుగులోను కొన్ని సినిమాలు తెరకెక్కించి దర్శకులు ఘన విజయం సాధించారు. అమ్మాయిఅబ్బాయి, ఆమధ్యలో ప్రవేశించే మరోఅమ్మాయి లేదా అబ్బాయి కథల్లో ఎప్పుడూ రొమాన్స్, కామెడీ హైలైట్ గానిలుస్తాయి. అలాంటి కథతోనే వచ్చింది సన్నీ సంస్కారికి తులసి కుమారి. ఈ చిత్రంలో యువతరం కథానాయకుడు వరుణ్ ధావన్-జాన్వీ- సన్యా మల్హోత్రా,రోహిత్ సరాఫ్..వీళ్ల మధ్యలో ప్రేమకథలు ఇంట్రెస్టింగ్ గానే ఉన్నా కానీ, కథ, కథనంలో కొత్తదనం లేకపోవడం అప్పటికే చూసేసిన ఫార్ములాతో సినిమాని నడిపించడంతో ఇది అంతంత మాత్రంగానే ఆ డుతోంది. ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు.

అయి తే ఈ చిత్రంలో జాన్వీ కపూర్-సన్యా మల్హోత్ర ఒకరితో ఒకరు పోటీపడి నటించిన బాత్రూమ్ సీక్వెన్స్ సోషల్ మీడియాల్లో వైరల్ గా మారింది. ఒకరినొకరు డామినేట్ చేసేందుకు పోటీపడే భామలుగా ఇద్దరినటనా ఆకట్టుకుంది.. ఇలాంటి లైటర్ వెయిన్ ఎలిమెంట్స్ సిని మాకిప్లస్ అయినా కానీ ఇప్పుడున్న యువతరం ఇంకా ఏదో కావాలనికోరుకుంటారు. కానీదానిని ఇవ్వడంలో దర్శకుడు సఫలం కాలేదనివిశ్లేషణలు వెలువడుతున్నాయి. అమ్మాయి- అబ్బాయి మధ్య చిగురించే ప్రేమ,మధ్యలో ప్రవేశించే ఇతరులతో ఆకర్షణలు వెరసి నేటి జెన్ జెడ్ ప్రే మల్లో కన్ఫ్యూజన్ ని తెరపై చూపించారు.

ఈ చిత్రంలో సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్ ల నేచురల్ పెర్ఫామెన్స్ ప్రధాన ఆకర్షణ? ఇదొక టైమ్ పాస్ మూవీ. జాన్వీ ఇటీవలి కాలంలో ప్రయోగాత్మక సినిమాల్లో నటిస్తూనే, ఇలాంటి రొమాంటిక్ కామెడీల్లోను నటిస్తోంది. మునుముందు తెలుగులో -పెద్ది సినిమాతో అలరించనుంది. వరుణ్ ధావన్ భేధియా-2 లాంటి వైవిధ్యమైన చిత్రం చేస్తూనే, ఇప్పుడు రొమాంటిక్ కామెడీలను వదిలి పెట్టడం లేదు.

# బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో..

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్. మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్న మాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.



# ఆట పేరుతో బుక్కయిపోయిన ఆలియా

ఒకరితో ప్రేమలో ఉన్నాడని తెలిసీ ఆయువకుడిని ప్రేమిస్తానని, అతడినే ఇష్టపడతానని అంటే దాని అర్థం ఏమిటి? నైతికంగా తప్పుడు ప్రవర్తనగానే దీనిని భావిస్తారు. అయితే సిగ్గు విడిచి అలాంటి పనికి తాను సిద్ధమేనని ఒప్పుకుంది ఆలియా భట్. టూమచ్ విత్ ట్వింకిల్ అండ్ కాజోల్ షోలోమీరు ఇష్టపడతారా? అనే విచిత్రమైన విభాగంలో ఆలియా భట్ తన గుట్టును దాచుకోకుండా బయటపెట్టేసింది. ప్రస్తుతం ఈ ఇంట్రెస్టింగ్ క్లిప్ అంతర్జాలంలో వైరల్ అవుతోంది. వీడియో క్లిప్ చూడగానే ఆలియా భట్‌పై నెటిజనులు విరుచుకుపడుతున్నారు. గేమ్ షోలో ఆలియా వ్యాఖ్యానిస్తూ, తన స్నేహితురాలి మాజీతో ప్రేమలో పడతాను అనే ఆప్షన్ ని ఎంచుకుంది. ఇది నిజంగా కత్రినను మోసం చేయడమేనని కూడా జనం కామెంట్ చేస్తున్నారు. ఆ సమయంలో కాజోల్, వరుణ్ అందరూ ఆశ్చర్యపోయారు. గతంలో కత్రినతో రణబీర్ రిలేషన్ షిప్ లో ఉన్న సమయంలోనే ఆలియాతోను అతడు డేటింగ్ చేసాడనే పుకార్లు ఉన్నాయి. ఇప్పుడు మరోసారి ఆలియా కారణంగానే రణబీర్ తన ప్రియురాలు కత్రిన నుంచి విడిపోయాడు! అనే అర్థం వచ్చేలా వ్యవహారం కనబడటంతో నెటిజనులు ఆలియాపై విరుచుకుపడుతున్నారు.ఆలియా కారణంగానే రణబీర్ తనప్రేయసి కత్రినను మోసం చేసాడా?అంటూ ప్రశ్నిస్తున్నారు. అసలే ఆలియా కారణంగానే ఇలా జరిగిందని అప్పట్లో పుకార్లు ఉన్నాయి.. వాటిని ఇంకా ప్రజలు మర్చిపోకపోయినా, ఇప్పుడు ఆలియా నోరు జారడం కొంప ముంచింది.




# నాని టైర్-2 హీరోనా..?



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకు పోతున్న విషయం తెలిసిందే. వరుస హిట్స్ తో ఫుల్ జోష్ లో ఉన్న ఆయన.. ఇప్పుడు మరిన్ని సినిమాలతో బిజీగా ఉన్నారు. క్రేజీ ప్రాజెక్టులు తన లైనప్ లో చేర్చుకుంటున్నారు. రీసెంట్ గా హిట్-3తో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకున్న నాని.. అంతకుముందు హ్యాట్రిక్ సాధించారు. దసరా మూవీతో మంచి హిట్ సొంతం చేసుకున్న నేచురల్ స్టార్.. ఆతర్వాత హాయ్ నాన్న మూవీతో మెప్పించారు. మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అనంతరం సరిపోదా శనివారంతో ఇంకో హిట్ ను సాధించారు. ఇప్పుడు హిట్-3తో వరుసగా నాలుగో విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ప్యారడైజ్ మూవీ లో నటిస్తూ బిజీగా ఉన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో రూపొందుతోంది. వచ్చే ఏడాది మార్చి 26న రిలీజ్ కానున్న ఆ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. రీసెం ట్ గా లీక్ అయిన నాని లుక్.. వాటిని మరింత పెంచింది. హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందనుంది. ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంటారని అంతా అప్పుడే ఫిక్స్ అయిపోయారు. అదే సమయంలో టాలీవుడ్ టైర్-2 హీరోల్లో నాని ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకు న్నారు. అనేక విషయాల్లో నాని టాప్ లో ఉన్నారు. కొంతకాలంగా ఆయన నటిస్తున్న సినిమాలు అన్ని.. స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తున్నాయి. బలమైన బాక్సాఫీస్ పుల్ ను చూపిస్తున్నాయి. ఓవర్సీస్ లో కూడా మిలియన్ డాలర్ మార్క్ క్రాస్ చేస్తున్నాయి. అక్కడ కూడా నానికి మంచి ఫ్యాన్‌బేస్ ఉంది. దీంతో ఆయన నటించిన సిని మాలు ఫారిన్ లో కూడా సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తున్నాయి. ముఖ్యంగా నేచురల్ స్టార్ సినిమాలు మినిమమ్ గ్యారంటీ అంతా ఫిక్స్ అయ్యేలా క్రేజ్ సంపాదించుకున్నారు. వర్త్ బుల్ మూవీస్ అనేలా స్టాంప్ వేసుకున్నారు. అదంతా ఆయన స్క్రిప్ట్ సెలక్షన్ వల్లే అని చెప్పాలి. ఎందుకంటే ప్రేక్షకులు భావోద్వేగపరంగా కనెక్ట్ అయ్యే కథలు మాత్రమే నాని ఎంచుకుంటున్నారు. అటు కమర్షియల్ గా.. ఇటు కంటెంట్ బేస్డ్ గా సమతుల్యం చేసుకుంటున్నారు. ముఖ్యంగా యాక్టింగ్ తో మెప్పిస్తున్నారు.

# రష్మిక మరో బిగ్ స్టెప్..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓరేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. బ్లాక్ బస్టర్ సినిమాలతో అందరినీ మెప్పిస్తున్న రష్మిక.. మరిన్ని సినిమాల్లో ఛాన్స్ లు సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. మొత్తానికి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా బిజీగా ఉన్న ఆమె.. షూటింగ్స్ తో తీరిక లేకుండా గడుపుతుందనే చెప్పాలి. ఇప్పుడు సౌత్ టు నార్త్.. అనేక ఆఫర్స్ ఆమె చేతిలోనే ఉన్నాయి. అలా తక్కువ టైమ్ లో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నట్లే ఉంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక మందన్న వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. ఆ విషయాన్ని ఆమెనే చెబుతూ పోస్ట్ చేసిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తొలుత ఓ వీడియో షేర్ చేస్తూ.. "నేను చివరకు దీన్ని రికార్డ్ చేస్తున్నానని నేను నమ్మలేకపోతున్నాను. మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, నేను నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న దానిపై పని చేస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. "మీరు దానిని అనుభవిస్తారని నేను ఆశిస్తున్నాను, మీరు దానినిఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను.దానినిమీతో పంచుకోవ డానికి వేచి ఉండలేను. చాలా చాలా చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఆందోళనగా ఉన్నాను. కృతజ్ఞతతో ఉన్నాను" అని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత తన తల్లితో జరిగిన సంభాషణ వీడియోను పోస్ట్ చేసింది. అందులో రష్మిక "నేను ఇప్పుడు చాలాముఖ్యమైన షూట్‌కువెళ్తున్నాను. మీరు చెప్పిన వ్యాపారాన్ని నేను ప్రారంభిస్తాను" అని తల్లితో చెప్పగా.. ఆమె బెస్ట్ విషెస్ చెబుతారు. అయితే రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేయనుందో వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో బెస్ట్ విషెస్ వెల్లువెత్తుతున్నాయి. బిజినెస్ లో కూడా సక్సెస్ అవ్వాలని అంతా కోరుకుంటున్నారు. కాగా, ఇప్పటికే అనేక మంది స్టార్ హీరోయిన్స్..సొంత ఫ్యాషన్ బ్రాండ్‌ను స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215